మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 83
పేజీలు : 3
ఆదివారం 12.10.2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కాంగ్రెస్‌లో మేడారం టెండర్ల లొల్లి

### మంత్రి పొంగులేటిపై ఫిర్యాదు



టి మీడియా ,అక్టోబర్ 11 , హైదరాబాద్: మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్ మధ్య వివాదం మరువక ముందే.. కాంగ్రెస్ క్యాబినెట్ మినిస్టర్స్ మధ్య మరో లొల్లి మొదలైంది. మేడారం అభివృద్ధి టెండర్ల విషయంలో వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, ఆ శాఖకు చెందిన మంత్రుల మధ్య విభేదాలు ముదిరి రచ్చకెక్కాయి. మంత్రి పొంగులేటిపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సీఎం రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. వరంగల్ రాజకీయాలతోపాటు దేవాదాయ శాఖలో మంత్రి పొంగులేటి జోక్యం చేసుకుంటున్నట్లు కొండా దంపతులు అందులో పేర్కొన్నారు.

# భూ (మీ) మాయలు

- "బై" నంబర్లతోదొడ్డిదారిన హక్కులు
- వివాదాస్పద స్థలాల వైపు రియల్ వ్యాపారులు
- మోసపోతున్న అసలైన యజమానులు



**టి మీడియా, అక్టోబర్ 10 , హైదరాబాద్ బ్యూరో :** భూముల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటం, అదే స్థాయిలో వివాదాలు పెరుగుతున్నాయి.10 ఏళ్ళ నుంచి ఉన్నది . చట్టాలు కొత్తవి వచ్చిన అందులో లోసుగులు అక్రమార్కులుకు వరం అయ్యాయి. వివాదాస్పద స్థలాలపై రియల్ ?ఎస్టేట్ వ్యాపారుల కన్ను వేస్తున్నారు. మరోవైపు ఒక్క 'బై' నంబర్? భూమి హక్కులను తలకిందులు చేస్తోంది. స్థలాలపై ఉన్న హక్కులను అసలైన యజమానులు నిరూపించుకోవాల్సిన పరిస్థితి వస్తోంది. భూమి విలువ ఎక్కువగా ఉన్న హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లో సర్వే బై నంబర్లు భూ యజమానుల్లో బేజారు పుట్టిస్తున్నాయి. రిజిస్ట్రేషన్లు, రెవెన్యూ శాఖల అధికారుల నిర్లక్ష్యం కారణంగా విలువ ఉన్న స్థలాలపై కొందరు దొడ్డిదారిన హక్కులు పొందుతున్నారు. చట్టాలను ఎంత పటిష్టం చేస్తున్నా, వాటి అమల్లో జరుగుతున్న అధికారుల నిర్లక్ష్యం సమస్యలను తెచ్చిపెడుతోంది. బంజారాహిల్స్‌లో సర్వే నంబరు 403లో రూ.750 కోట్ల విలువ ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిపై హక్కుల కోసం ఓ వ్యక్తి చక్రం తిప్పాడు. సర్వే నంబరుకు బై నంబరు వేసి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నం చేశాడు. చివరికి హైడ్రా రంగంలోకి దిగి రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న భూ రికార్డులను వెలుగులోకి తీసుకువచ్చి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుంది. లేదంటే విలువైన ఆ భూమి ఖతం అయ్యేదే.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లో 1997 సంవత్సరంలో ఏడుగురు వ్యక్తులు ఒక సర్వే నంబరులోని 7 ఫ్లాట్లను కొనుగోలు చేశారు. అనంతరం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దాని ఆధారంగా ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లు పొందారు. 2007 సంవత్సరంలో ఎల్‌ఆర్ఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకున్నారు. ఇదిలా ఉండగా నారాయణ రెడ్డి అనే వ్యక్తి 2018 సంవత్సరంలో అవే 7 ఫ్లాట్లకు సంబంధించి సర్వే నంబరుకు బై నంబరు (ఎ) వేసి మరికొందరికి విక్రయించాడు. కొన్న వారు ఆ డీడ్స్‌ను అడ్డంగా పెట్టుకుని ఇంటి నంబర్లు, విద్యుత్ మీటర్లకు దరఖాస్తు చేస్తే ఆయా శాఖల అధికారులు గుడ్డిగా మంజూరు చేసేశారు. రిజిస్ట్రేషన్ విషయంలో సబ్ రిజిస్ట్రార్ ఆ భూముల గత చరిత్రను (లింక్) పరిశీలించకుండానే బై నంబరుతో రిజిస్ట్రేషన్ చేయడంతో మొదట కొనుగోలు చేసిన వారు సమస్యల్లో వ డ్డా రు.

### బై నంబర్ అంటే ఏమిటీ ..?

భూములు, స్థలాలకు మూల సర్వే నంబర్? ఉంటుంది. ఓ సర్వే నంబర్?లో కొంత భాగాన్ని అమ్మడం, లేదా కుటుంబ సభ్యులు పంచుకోవడం వంటి సందర్భాల్లో నూతనంగా ఏర్పడే భూ భాగానికి మూల సర్వే నంబర్? పక్కన బై (/)తో ఉప సంఖ్యను చేర్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేస్తారు. బై నంబర్? వేసే ముందు ఆ భూమి లేదా స్థలం లింక్‌ను పరిశీలిస్తారు. గత చరిత్రను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే నూతనంగా బై నంబర్? కేటాయించాలి.వివాదాస్పద స్థలాలపై కన్నుభూముల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో కొందరు స్థిరాస్తి వ్యాపారులు, నాయకులు వివాదాస్పద స్థలాలపై కన్నేశారు. వివాదాల కారణంగా తక్కువ ధరలకే సంబంధిత భూములను కొనుగోలు చేస్తున్నారు. ఆ సమస్యలు పరిష్కారం అయ్యాక నాలుగైదు రెట్లు అధిక ధరకు విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు. జగిత్యాల జిల్లాలో రెండేళ్లుగా సామాన్యులు మొదలు వ్యాపారులు, ఉద్యోగులు క్రిప్టో కరెన్సీలో రూ.కోట్లలో పెట్టుబడులు పెట్టి నష్టపోవడంతో కొన్ని నెలల పాటు స్థిరాస్తి వ్యాపారం మందగించింది. ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు జిల్లాలో ఏ ప్రాంతంలో వివాదాస్పద భూములున్నా, వాటిని చౌకగా కొనుగోలు చేస్తూ కొత్త దందాలకు తెరలేపారు.

రి జి స్ట్రే ష న్ల శాఖ అధికారులకు పలుమార్లు కంప్లైంట్ చేసినా మీనమేషాలు లెక్కించడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు.

### భూముల సమగ్ర సర్వే చేయాలి

రాష్ట్రంలో 1936లో భూముల సర్వే జరిగింది. అప్పటి దస్త్రాల ఆధారంగానే ప్రస్తుతానికి భూముల నిర్వహణ కొనసాగుతోంది. ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి భూముల సమగ్ర సర్వే చేయాలని చట్టం చెబుతోంది. లేదా టైటిల్ డీడ్ యాక్ట్ అమల్లోకి అయినా తేవాలి. ఇప్పటి వరకు సర్వే జరగలేదు. ఇది జరిగితే అన్ని భూములకు తిరిగి నూతన సర్వే నంబర్లు లేదా యూనిక్ నంబర్లు వస్తాయి. ఇప్పుడు వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ సందర్భంగా భూమి పటం జోడించడాన్ని రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకాలు పూర్తి అయితే ఇది అమల్లోకి రానుంది. దీనివల్ల డబుల్ రిజిస్ట్రేషన్లు, తప్పుడు రిజిస్ట్రేషన్లకు ఆస్కారం ఉండదు. స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లకు కూడా ఇలాంటి విధానం అమలు చేస్తే సమస్యలను మొదట్లోనే కట్టడి చేయడానికి వీలు ఉంటుంది.



### రాజధానిలో రూ.15 కోట్ల పెట్టుబడులు


జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని పలువురు ప్రముఖులు, స్థిరాస్తి వ్యాపారులు కలిసి హైదరాబాద్?లోని ఓ ప్రాంతంలో వివాదాస్పద భూమి కొనుగోలు చేయడానికి దాదాపు రూ.15 కోట్లు పెట్టుబడిగా వెచ్చించినట్లు సమాచారం. రూ.90 కోట్ల విలువైన భూమి తక్కువ ధరకు వస్తుందని నమ్మించడంతో కొందరు అంత పెద్ద మొత్తాన్ని మధ్యవర్తికి అప్పగించినట్లు తెలిసింది. అయితే డబ్బులు చెల్లించి నెలలు గడుస్తున్నా అటు భూమి దక్కక, ఇచ్చిన నగదు తిరిగి రాక బాధితులు ఆందోళన చెందుతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

### దాడులకు సైతం వెనకాడటం లేదు

కొందరు స్థిరాస్తి వ్యాపారులు, నాయకులు భూముల యజమానులకు తెలియకుండా అధికారుల అండతో అడ్డదారుల్లో రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. దీంతో భూములకు సంబంధించి గ్రామాల్లో గొడవలకు దారి తీస్తోంది. ఇలా భూ ఆక్రమణలకు పాల్పడే వారు బ్లాక్? మెయిలింగ్, బెదిరింపులు, దాడులకు సైతం వెనకాడటం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

## రైతుల ముఖంలో ఆనందం మా లక్ష్యం

### ప్రధాని నరేంద్ర మోదీ



**టీ మీడియా, అక్టోబర్ 11, ఢిల్లీ:** రైతుల కోసం ఖర్చు చేయడంలో వెనుకాడేది లేదని, వాళ్ళు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. గత ప్రభుత్వాలు రైతుల గురించి ఏనాడు పట్టించుకోలేదని, ఎన్?డీఏ అధికారంలోకి వచ్చాక వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని పేర్కొన్నారు. దిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వేదికగా ఆయన దేశవ్యాప్తంగా పీఎం ధనధాన్య కృషి యోజన పథకం, పప్పుధాన్యాల ఆత్మనిర్భరతను ప్రారంభించారు. వ్యవసాయ రంగానికి రూ.35,440 కోట్లతో ఈ రెండు పథకాలను ప్రారంభించారు. వ్యవసాయం, పశుసంవర్ధకం, మత్స్య, ఆహార ప్రాసెసింగ్ రంగాలలో రూ.5,450 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను ఆయన ప్రారంభించారు. రూ.815 కోట్ల విలువైన అదనపు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.

'వికసిత్ భారత్? వైపు అడుగులు వేయడంలో రైతులు కీలక పాత్ర పోషిస్తున్నారు. వారి ప్రయోజనాల కోసం అనేక పథకాలు తీసుకొచ్చాం. ఈ చారిత్రాత్మక రోజున దేశ స్వావలంబన, రైతుల సంక్షేమం కోసం రెండు కొత్త పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఇవి కోట్లాది మంది రైతుల జీవితాలను మార్చనున్నాయి. మేం ఏ పథకం ప్రారంభించినా పేదలను దృష్టిలో పెట్టుకునే చేస్తున్నాం. రైతుల ముఖాల్లో ఆనందం చూడాలనేదే మా మొదటి ప్రాధాన్యత. రైతులకు ఎదురవుతున్న సవాళ్ల పరిష్కారంలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. గత ప్రభుత్వాలు దేశంలోని 100కు పైగా జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా ప్రకటించాయి. వాటి అభివృద్ధిని పూర్తిగా మరిచిపోయాయి. ఎన్?డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ వెనకబడిన జిల్లాలపై ప్రత్యేక దృష్టిసారించి, వాటిని ఆశావహ జిల్లాలుగా ప్రకటించాయి. ఆయా ప్రాంతాల్లో వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తోంది. వీటన్నింటినీ ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన కిందకు తీసుకొస్తున్నాం' అని ప్రధాని మోదీ తెలిపారు.

**- వ్యవసాయంపై సరైన దృక్పథం లేదు : మోదీ**

గత ప్రభుత్వానికి వ్యవసాయ పట్ల సరైన దృక్పథం లేకపోవడం వల్లే బలహీనపడిందని కాంగ్రెస్?పై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. 'వ్యవసాయం ఎప్పుడూ మన అభివృద్ధి ప్రయాణంలో కీలకమైన భాగంగా ఉంది. కాలం మారుతున్న కొద్దీ వ్యవసాయానికి ప్రభుత్వ మద్దతు లభించడం చాలా ముఖ్యం. దురదృష్టవశాత్తు గత ప్రభుత్వాలు వ్యవసాయాన్ని విస్మరించాయి. వారి వద్ద దిశా నిర్దేశం లేదు. వ్యవసాయ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ విభాగాలు తమదైన రీతిలో పని చేశాయి. ఫలితంగా వ్యవసాయ రంగం క్రమంగా బలహీనపడటానికి దారితీసింది. 21వ శతాబ్దపు భారత్ వేగవంతమైన అభివృద్ధి సాధించాలంటే వ్యవసాయ రంగంలో సంస్కరణలు తప్పనిసరి. ఇది 2014లో ప్రారంభమైంది. పూర్వ ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణిని మార్చి, విత్తనం నుంచి మార్కెట్ వరకు అనేక సంస్కరణలు అమలు చేశాం. ఈ మార్పుల ఫలితాలు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి' అని అన్నారు.గత 11 ఏళ్లలో వ్యవసాయ ఎగుమతులు, ఉత్పత్తి భారీగా పెరిగాయని ప్రధాని మోదీ వివరించారు. 'ధాన్యం ఉత్పత్తి సుమారు 90 మిలియన్ మెట్రిక్ టన్నులు పెరిగింది. పండ్లు, కూరగాయల ఉత్పత్తి 64 మిలియన్ మెట్రిక్ టన్నులకు పైగా పెరిగింది. ఇవాళ భారత్ ప్రపంచంలో పాలు ఉత్పత్తిలో నంబర్ వన్, చేపల ఉత్పత్తిలో రెండో స్థానం, తేనె ఉత్పత్తి 2014తో పోలిస్తే రెండింతలు పెరిగింది. గుడ్ల ఉత్పత్తి కూడా రెండింతలైంది. ఈ కాలంలో ఆరు పెద్ద ఎరువుల కర్మాగారాలు ఏర్పాటు అయ్యాయి. రైతులకు 250 మిలియన్లకు పైగా సాయిల్ హెల్త్ కార్డులు ఇచ్చాం. సూక్ష్మ నీటిపారుదల సౌకర్యాలు 100 లక్షల హెక్టార్లకు చేరాయి. పీఎం పంట బీమా పథకం ద్వారా రైతులకు రూ. 2 లక్షల కోట్లకు పైగా బీమా క్లెయిమ్స్ అందాయి. ఇది చిన్న విషయం కాదు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## పంచాయతీల్లోనూ పట్టణ తరహా సేవలు


### ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ

**టి మీడియా, అక్టోబర్ 10, అమరావతి :**

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో పంచాయతీల్లోనూ పట్టణ తరహా సేవలు గ్రామపంచాయతీల పరిపాలనా వ్యవస్థలో సంస్కరణలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్, ఆ శాఖ ఉన్నతాధికారులు, నిపుణులు అధ్యయనం చేసి రూపొందించిన ప్రతిపాదనలకు క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కొత్త విధానం ప్రకారం గ్రామ జనాభా, ఆదాయానికి తగ్గ సిబ్బంది అందుబాటులో ఉండేలా పంచాయతీ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించనున్నారు. వార్షికాదాయం ఆధారంగా వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో వర్గీకరించిన క్లస్టర్ విధానానికి స్వస్తి పలికారు. కొత్త విధానంలో మొత్తం పంచాయతీలను స్పెషల్‌తోపాటు మరో మూడు గ్రేడ్లుగా విభజించనున్నారు. పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారి- పీడీఓగా పేరు మార్చుతున్నారు. కొత్త విధానంలో ప్రజలకు మెరుగైన సేవలతో పాటు సిబ్బందికి ఎప్పటికప్పుడు పదోన్నతులు లభించనున్నాయి.

వైఎస్సార్సీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 7 వేల 244 క్లస్టర్ల స్థానంలో 13 వేల 351 గ్రామ పంచాయతీలు స్వతంత్రంగా పని చేసేందుకు వీలుగా చేసిన ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించడంతో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ తదుపరి చర్యలకు సిద్ధమవుతోంది. కొత్త వ్యవస్థలో మొత్తం 13 వేల 351 మంది కార్యదర్శులు ఉంటారు. స్పెషల్ గ్రేడ్ పంచాయతీల్లో 359, ప్రథమ గ్రేడ్ పంచాయతీల్లో 3 వేల 82, ద్వితీయ గ్రేడ్ పంచాయతీల్లో 3 వేల 163, తృతీయ గ్రేడ్ పంచాయతీల్లో 6 వేల 747 మంది సిబ్బంది ఉంటారు. వీరికి అనుబంధంగా స్పెషల్ గ్రేడ్‌లో 18 మంది, ప్రథమ గ్రేడ్‌లో 17 మంది, ద్వితీయ గ్రేడ్‌లో 8 మంది, తృతీయ గ్రేడ్‌లో ఆరుగురు సిబ్బంది సేవలందిస్తారు.

10 వేలకు పైగా జనాభా, కోటి రూపాయల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగిన పంచాయతీలను స్పెషల్ గ్రేడ్ విభాగంలో చేర్చనున్నారు. అలాగే 5 వేలకు పైగా జనాభా కలిగిన గిరిజన ప్రాంతం కూడా స్పెషల్ గ్రేడ్ కిందికే రానుంది. 3 వేల నుంచి10 వేల లోపు జనాభా ఉండి, 30 లక్షల నుంచి కోటి వార్షిక ఆదాయం ఉండే మండల కేంద్రంలోని పంచాయతీని ప్రథమ గ్రేడ్‌గా పరిగణించనున్నారు. 2 వేల 500 నుంచి 5 వేల జనాభా ఉండే మండల కేంద్ర గిరిజన పంచాయతీనీఈ కేటగిరీలోకే చేర్చనున్నారు. 2 నుంచి 3 వేలలోపు జనాభా ఉండే పంచాయతీని, 15 వందల నుంచి 2 వేల 500 లోపు జనాభా ఉండే గిరిజన పంచాయతీని ద్వితీయ గ్రేడ్‌గా పరిగణించనున్నారు.ఇక 2 వేల లోపు జనాభా కలిగిన పంచాయతీలు, 15 వందల లోపు జనాభా కలిగిన గిరిజన పంచాయతీలను తృతీయ గ్రేడ్ కేటగిరీలోకి చేర్చనున్నారు.స్పెషల్, గ్రేడ్-1 పంచాయతీలను పట్టణ తరహా సేవలందించే రూర్బన్ వ్యవస్థగా తీర్చిదిద్దనున్నారు. వీటిలో పురపాలక తరహాలో పరిపాలన,



గ్రామీణ ప్రణాళిక, ప్రజారోగ్యం, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, ఇంజినీరింగ్ విభాగాలు ఏర్పాటు చేస్తారు. పురపాలక తరహాలోనే ఇళ్లు, భవనాల నిర్మాణానికి అనుమతులు, అక్రమ నిర్మాణాల నియంత్రణకు పంచాయతీల్లో కంట్రీ ప్లానింగ్ ఎగ్జిక్యూటివ్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రణాళిక విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు.గ్రేడ్-1 పంచాయతీల్లో పనిచేస్తున్న 359 మంది కార్యదర్శుల వేతనశ్రేణి పెంపుతోపాటు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్యాడర్‌లో పదోన్నతి కల్పించనున్నారు. వీరిని రూర్బన్ పంచాయతీల్లో నియమిస్తారు. వీరితో పాటు 359 మంది జూనియర్ అసిస్టెంట్ కమ్ బిల్ కలెక్టర్ల శ్రేణిని పెంచి సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించనున్నారు. మినిస్టీరియల్, క్షేత్రస్థాయి సిబ్బంది పోస్టుల మధ్య పరస్పర ఉద్యోగోన్నతులకు అవకాశం కల్పించనున్నారు.

## చరవాణి పక్కన పెట్టాల్సిందే

### ఆర్టీసీ డ్రైవర్లకు ఫోన్ వాడకం నిషేధం

**టి మీడియా ,అక్టోబర్ 11 , హైదరాబాద్:**

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అత్యంత సురక్షితం అని సంస్థ చెబుతుంది. అయినా అప్పుడప్పుడు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. డ్రైవర్ల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమవుతోంది! డ్రైవర్లు ఫోన్?లో మాట్లాడుతూ విధులు నిర్వహించడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆర్టీసీ గుర్తించింది.మద్యం సేవించి విధులకు హాజరు కాకుండా డిపోల్లో ఇదివరకే బ్రీత్ అనలైజర్?తో డ్రైవర్లకు పరీక్షలు నిర్వహిస్తుండగా, తాజాగా ఫోన్ వినియోగంపై నియంత్రణ చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 11 రీజియన్ల పరిధిలో ఒక్కో డిపో చొప్పున ప్రయోగాత్మక అమలుకు ఎంపిక చేసింది. కరీంనగర్ రీజియన్ నుంచి జగిత్యాల డిపోలో దీనిని అమలు చేస్తున్నారు.

**అత్యవసరమైతే కంట్రోల్ రూమ్ నుంచి**

ఈ ఫోన్ నిషేధాన్ని? సెప్టెంబరు 1 నుంచి జగిత్యాల డిపోలో అమలు చేస్తున్నారు. డ్రైవర్లు విధుల్లో చేరే సమయంలో వారి ఫోన్? డిపాజిట్ చేసేలా డిపోలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. డిపోలో సొంత, అద్దె బస్సులు కలిపి మొత్తం 115 ఉండగా, ఒక్కో బస్సుకు 2.3 నిష్పత్తిలో 265 మంది డ్రైవర్లు సేవలందిస్తున్నారు. వీరంతా వెంట ఫోన్



లేకుండానే విధులు నిర్వహిస్తున్నారు. అత్యవసర సమయాల్లో కుటుంబ సభ్యులతో మాట్లాడాలంటే బస్టాండుకు వచ్చాక కంట్రోల్? రూమ్? నుంచి తమ వారికి ఫోన్ చేసి మాట్లాడుతున్నారు.

**ప్రత్యేక విజిలెన్స్ బృందాలు**

డ్రైవర్ల ఫోన్ వాడకంపై పకడ్బందీ నిఘా ఉంచిన అధికారులు, కండక్టర్?కు సైతం బాధ్యత అప్పగించారు. విధి నిర్వహణలో డ్రైవర్ ఫోన్? మాట్లాడితే కచ్చితంగా సమాచారం ఇవ్వాలని, ప్రయాణికుల నుంచి ఫిర్యాదు వస్తే డ్రైవర్?తో పాటు కండక్టర్?పైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. మొబైల్?ఫోన్? నిషేధం పక్కాగా అమలు చేసేందుకు రీజియన్ల వారీగా ప్రత్యేక విజిలెన్స్ బృందాలను ఏర్పాటు చేశారు.


**రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు సన్నాహాలు**

కొన్ని సందర్భాల్లో విజిలెన్స్ అధికారులు సాధారణ ప్రయాణికుల్లా టికెట్ తీసుకొని బస్సులో ప్రయాణిస్తారు. ఫోన్? నిషేధం అమలు తీరును ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారు. సుమారు ఒకటిన్నర నెలలుగా ఈ నిషేధం అమలవుతుండగా, మంచి ఫలితాలు వస్తుండటంతో త్వరలో రాష్ట్రవ్యాప్తంగా దీనిని అమలు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

**ఈ బస్సుల్లో మినహాయింపు**

డ్రైవర్లు విధులకు వచ్చినప్పుడే సెక్యూరిటీ వద్ద ఫోన్ డిపాజిట్ చేయడం, విధులు పూర్తయ్యాక తిరిగి తీసుకొనేందుకు వీలుగా ప్రత్యేకంగా రిజిస్టర్ నిర్వహిస్తున్నామని జగిత్యాల డిపో మేనేజర్ కల్పన అన్నారు. అత్యవసరమైతే కండక్టర్ వద్ద ఉన్న చరవాణి వినియోగించేలా వెసులుబాటు కల్పించడంతో పాటు, బస్టాండ్లలోని కంట్రోలర్ల వద్ద సీయూజీ ఫోన్?లను అందుబాటులో ఉంచామని తెలిపారు. కండక్టర్లు లేకుండా నడిచే సూపర్ లగ్జరీ, తదితర సర్వీసుల్లో మాత్రం రిజర్వేషన్ తదితర అవసరాల కోసం టిమ్ డ్రైవర్ల వద్ద ఫోన్?ను అనుమతించామని పేర్కొన్నారు."డ్రైవర్లు విధులకు వచ్చినప్పుడే సెక్యూరిటీ వద్ద ఫోన్ డిపాజిట్ చేయడం, విధులు పూర్తయ్యాక తిరిగి తీసుకొనేందుకు వీలుగా ప్రత్యేకంగా రిజిస్టర్ నిర్వహిస్తున్నాం. అత్యవసరమైతే కండక్టర్ వద్ద ఉన్న చరవాణి వినియోగించేలా వెసులుబాటు కల్పించడంతో పాటు, బస్టాండ్లలోని కంట్రోలర్ల వద్ద సీయూజీ ఫోన్?లను అందుబాటులో ఉంచాం.

# బిహార్ ఎన్నికలకు బీజేపీ లిస్ట్




- **సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో చాలా మందికి నో**

**టీ మీడియా, అక్టోబర్ 11, బిహార్:**

అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటికే నగారా మోగగా, మొదటి దశ నామినేషన్ పత్రాల దాఖలు శుక్రవారం ప్రారంభమైంది. అక్టోబర్? 17 వరకు అభ్యర్థులు తమ నామినేషన్? పత్రాలు దాఖలు చేసే అవకాశం ఉండగా, ఆ తర్వాత రోజు నామినేషన్ పత్రాల పరిశీలన జరుగుతుంది. అయితే నవంబర్? 6న మొదటి రౌండ్ లో పట్నా, దర్భంగా, మాధేపురా, సహర్సా, ముజఫర్‌పుర్, గోపాల్‌గంజ్, సివాన్, సరన్?, వైశాలి, సమస్తిపూర్?, బెగుసరాయ్?, అఖిసరాయ్?, ముంగేర్?, షేక్?పురా, నలంద, బక్సర్?, భోజ్?పూర్? జిల్లాల్లో ఎన్నికలు జరగనున్నాయి.

బీజేపీకి చెందిన 85 మంది అభ్యర్థుల జాబితా ఇప్పుడు అందింది. 85 సీట్ల నుంచి సగం మంది ఎమ్మెల్యేలకు తమ నియోజకవర్గాలకు సిద్ధం కావడానికి అనుమతి లభించింది. 41 మంది అభ్యర్థుల పేర్లు ఖరారు చేసింది బీజేపీ. లౌరియా నుంచి వినయ్ బిహారీ, చన్పాటియా నుంచి ఉమాకాంత్ సింగ్, బెట్టియా నుంచి రేణు దేవి, హరిసిద్ధి నుంచి కృష్ణ నందన్ పాస్వాన్, గోవింద్‌గంజ్ నుంచి సునీల్ మణి తివారీ, పిప్రా నుంచి శ్యామ్ బాబు ప్రసాద్ యాదవ్, మధుబన్ నుంచి రాణా రణధీర్ సింగ్, మోతిహారి నుంచి ప్రమోద్ కుమార్ పోటీ చేయనున్నారు.

చిరయ్య నుంచి లాల్‌బాబు ప్రసాద్ గుప్తా, ఢాకా నుంచి పవన్ జైస్వాల్, రిగా నుంచి మోతీలాల్ ప్రసాద్, బత్నాహా నుంచి అనిల్ రామ్, పరిహార్ నుంచి గాయత్రి దేవి, బెనిపట్టి నుంచి వినోద్ నారాయణ్ ఝా, ఖజౌలి నుంచి అరుణ్ శంకర్ ప్రసాద్ ఉన్నారు. బిస్ఫీ నుంచి హరిభూషణ్ ఠాకూర్ 'బచౌల్', ఝంజర్‌పూర్ నుంచి నితీష్ మిశ్రా, ఛతాపూర్ నుంచి నీరజ్ కుమార్ సింగ్, ఫోర్బ్స్‌గంజ్ నుంచి విద్యాసాగర్ కేసరి, బన్మాంఖి నుంచి కృష్ణ కుమార్ రిషి (ఎస్సీ), పూర్ణియా నుంచి విజయ్ ఖేమ్కా, కతిహార్ నుంచి తార్కిషోర్ ప్రసాద్, ప్రాణ్పా జ్ సన్హా సింగ్ బరిలో దిగనున్నారు.

దర్భంగా కేవారి నుంచి మురారి మోహన్ ఝా, జాలే నుంచి జీవేష్ కుమార్, ఔరాయ్ నుంచి రామ్ సూరత్ రాయ్, కుధ్ని నుంచి కేదార్ ప్రసాద్ గుప్తా, బారురాజ్ నుంచి అరుణ్ కుమార్ సింగ్ తమ టికెట్లను కన్ఫర్మ్ చేసుకున్నారు. అదనంగా, పారు నుంచి అశోక్ కుమార్ సింగ్, బరౌలి నుంచి రాంప్రవేశ్ రాయ్, గోపాల్‌గంజ్ నుంచి కుసుమ్ దేవి, గోరియాకోఠి నుంచి దేవేష్‌కాంత్ సింగ్, అమనోర్ నుంచి కృష్ణ కుమార్ మంతు, హాజీపూర్ నుంచి అవధేష్ సింగ్, రోసెరా నుంచి వీరేంద్ర పాస్వాన్, బెగుసరాయ్ నుంచి కుందన్ సింగ్, బిహ్పూర్ నుంచి కుమార్ శైలేంద్ర, కటోరియా నుంచి నిక్కీ హెంబ్రామ్, షరీఫ్ నుంచి సునీల్ కుమార్ అభ్యర్థులుగా నిర్ధరించారు.

44 సీట్లలో బీజేపీ అభ్యర్థులను మారుస్తుందా?

44 సీట్లలో అభ్యర్థులను బీజేపీ మార్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. 44 సీట్లలో అనేక మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు. రాంనగర్ నుంచి భగీరథి దేవి (ఎస్సీ), బగాహా నుంచి రామ్ సింగ్, నర్కటియాగంజ్ నుంచి రష్మీ వర్మ, నౌతన్ నుంచి నారాయణ్ ప్రసాద్, రక్సాల్ నుంచి ప్రమోద్ సిన్హా, సితామర్హి నుంచి మిథ్లేష్ కుమార్, రాజ్‌నగర్ నుంచి రాంప్రీత్ పాశ్వాన్ (ఎస్సీ), నార్పత్‌గంజ్ నుంచి జైప్రకాష్ యాదవ్, నార్పత్‌గంజ్ నుంచి జైప్రకాష్ యాదవ్, కోవిత మండల్ గౌరబౌరామ్, అలీనగర్ నుంచి మిశ్రీలాల్ యాదవ్, హయాఘాట్ నుంచి రామచంద్ర సాహ్, సాహెబ్‌గంజ్ నుంచి రాజు కుమార్ సింగ్, దరౌండా నుంచి కరంజిత్ సింగ్ సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నా వారి సీట్లు ఖరారు కాలేదు.

ఇదిలా ఉండగా, తారయ్య నుంచి జనక్ సింగ్, చాప్రా నుంచి సీఎన్ గుప్తా, లాల్‌గంజ్ నుంచి సంజయ్ కుమార్ సింగ్, పటేపూర్ నుంచి లఖిందర్ పాశ్వాన్, మొహియుద్దీన్ నగర్ నుంచి రాజేశ్ సింగ్, బచ్వారా నుంచి సురేంద్ర మెహతా, పిర్పైంటి నుంచి లాలన్ కుమార్ పాశ్వాన్, పీర్పైంటి నుంచి లాలన్ కుమార్ పాశ్వాన్, కహల్‌గావ్ నుంచి రామ్‌నారాయన్ కుమార్, బ్యాంక్ నుంచి ప్రవణ్ కుమార్ యాదవ్ టికెట్లు దక్కాయి. లఖిసరాయ్ నుంచి విజయ్ కుమార్ సిన్హా, బార్హ్ నుంచి జ్ఞానేంద్ర సింగ్ గ్యాను, దిఘా నుంచి సంజీవ్ చౌరాసియా, బంకీపుర్ నుంచి నితిన్ నవీన్, కుమ్రార్ నుంచి అరుణ్ కుమార్ సిన్హా పేర్లు ఖరారు కాలేదు. పాట్నా సాహిబ్ నుంచి నంద్ కిషోర్ యాదవ్, విక్రమ్ నుంచి సిద్ధార్థ్ సౌరభ్, బర్హారా నుంచి రాఘవేంద్ర ప్రతాప్ సింగ్, అరా నుంచి అమరేంద్ర ప్రతాప్ సింగ్, మొహానియా నుంచి సంగీత కుమారి , భబువా నుంచి భరత్ బింద్, చెనారి నుంచి మురారి ప్రసాద్ గౌతమ్ , దేవిర్ నుంచి దేవిర్ కుమార్, గయా నుంచి దేవిర్ గన్, గయా నుంచి దేవిర్ కుమార్ వార్సాలిగంజ్, జముయికి చెందిన శ్రేయసి సింగ్ అనిశ్చితంగా ఉన్నారు. అదనంగా, బక్సర్, డుమ్రాన్, బ్రహ్మపుర్ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేయలేదు.



## కాంగ్రెస్ మోసపూరిత హామీలను గమనిస్తున్నారు

- **బిఆర్ఎస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్**

**టీ మీడియా 11అక్టోబర్ వనపర్తి బ్యూరో:**

కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసింది. రైతులు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు చాలా వరకు అమలు కాలేదు. అందుకే ఈ కాంగ్రెస్ బాకీ కార్డు" కార్యక్రమం ద్వారా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాకీ హామీల గురించి స్పష్టమైన అవగాహన కల్పించాలి. ప్రతి ఇంటికి బాకీ కార్డులను పంపిణీ చేసి, కాంగ్రెస్ చేసిన మోసాలను, ఇంకా నెరవేరని హామీలను ప్రజలకు వివరించాలి. వార్డులో ప్రతి ఇంటికి చేరడం ద్వారా ప్రజలు నిజమైన సమాచారం తెలుసుకుని భవిష్యత్తులో సరైన నిర్ణయాలు తీసుకునే అవకాశాన్ని పొందుతారు. ప్రతి ఇంటికి బాకీ కార్డులను పంపిణీ చేయడం మన ప్రధాన లక్ష్యం.

# పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **వంటేరు ప్రతాప్ రెడ్డి**

**టీ మీడియా అక్టోబర్ 11: ఉమ్మడి మెదక్ బ్యూరో :**



అకాల వర్షాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎఫ్ డీ సి చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి వంటేరు ప్రతాపరెడ్డి డిమాండ్ చేశారు. ?శనివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని అలీరాజ్ రాపేట గ్రామంలో దెబ్బతిన్న పత్తి పంటలను మండల నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాపరెడ్డి మాట్లాడుతూ. ఈసంవత్సరం అధిక వర్షాల కారణంగా తెలంగాణలో అనేక ప్రాంతాల్లో, ముఖ్యంగా సిద్దిపేట జిల్లా లోనీ జగదేవపూర్ మండలంలో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయానికి అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయినట్లు తెలిపారు. సాధారణంగా ఎకరాకు 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా, ఇప్పుడు కేవలం ఒకటి లేదా రెండు క్వింటాళ్లకు మించి వచ్చే పరిస్థితి లేదన్నారు. వర్షాల వల్ల పత్తి చెట్లు ఏపుగా పెరిగినా, కాయలు కుళ్లిపోవడంతో రైతులు అయోమయ స్థితిలో ఉన్నట్లు తెలిపారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కింద 25000 వేల రూపాయల వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండలలో సి సి పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో వారి వెంట మండల మాజీ ఎంపీపీ బాలేశం గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీల ఫోరంజిల్లా అధ్యక్షులు కిరణ్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కవిత,మాజీ కో ఆప్షన్ ఏక్ బాల్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గుప్తా,యాదవ రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, జగదేవపూర్ గ్రామ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గణేష్,మండల నాయకులు శ్రీను, అలిమ్, వంశి,మహేష్, భాస్కర్, వెంకట చారి, సురేష్, బాల్ రెడ్డి,బాపు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

- **బీజేపీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్**

**టీ మీడియా ,అక్టోబర్11,ఉమ్మడి మెదక్ బ్యూరో:**



బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై ఎంఐఎం అనుభంద సంస్థ మజిలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ చేసిన వాక్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మెదక్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ అన్నారు. శనివారం రోజు ఏడుపాయల వన దుర్గామాత సన్నిధిలోఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల ఐదో తేదీన ఏడుపాయలలో ఇరు వ్యాపార కుటుంబాల మధ్యలో జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఒక వ్యక్తి మరణించారని మరణించిన మహబూబ్ కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన ఎంఐఎం అనుబంధ సంస్థ మజిలీస్ బచావో తహరిక్ స్పోక్స్ పర్సన్ అంజాదుల్లా ఖాన్ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేసారని దుయ్యాబట్టారు పరామర్శించడం తప్పులేదనీ ఆముసుగులో బిజెపి నాయకులపై ఈ రకమైన వివాదాస్పద వ్యాఖ్యలు చేసి తద్వారా మతకల్లోలాలను పల్లెటూర్లలో కూడా రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని వారు చేస్తున్న కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నామని,తక్షణమే ఈ వ్యాఖ్యలపై తగు చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. .ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి రంజిత్ రెడ్డి,మెదక్ జిల్లా నాయకులు పాపన్నపేట మండల కమిటీ నాయకులు కొల్చారం మండల కమిటీ నాయకులు పెద్ద ఎత్తున బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ల కబ్జా



- **అక్రమంగా కుంట నీటిని తీసేస్తున్నారు**
- **మామూళ్ల మత్తులో ఇరిగేషన్ అధికారులు**

**టీ మీడియా ,అక్టోబర్11,ఉమ్మడి మెదక్ బ్యూరో:**

ఇందు గలదు అందు లేదనే సందేహం వలదు ఎందెందు వెతికినా అందందు అవినీతి కలదు అన్నట్టు సోలార్ కంపెనీలా బాగోతం తీగలాగితే డొంక కదులుతోంది. సోలార్ కంపెనీ పేరు మీద భూములు కొనుగోలు చేసి విద్యుత్ ఉత్పత్తిని కొనసాగిస్తామని గొప్పలు చెప్పిన యాజమాన్యం చెరువులను కుంటలు మింగేసి అక్రమాలకు పాల్పడిన వైనం ఇది. మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కొనుగోలు చేసిన భూముల్లో కుంటలను సైతం దర్జాగా కబ్జా చేసి సోలార్ ప్లాంట్ వేసిన అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో నిద్రిస్తూ కాసుల కక్కుర్తి తో చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారన్నది నగ్న సత్యం. టేక్మాల్ మండలంలో ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నారా లేక ఆ శాఖనే ఈ మండలంలో లేదా అనే సందేహాలు వస్తున్నాయి. చుట్టపుగా వస్తు విధులను మమ అనిపిస్తూ అక్కడక్కడ కనిపిస్తూ వెళ్తున్నారే తప్ప సమస్యలను గుర్తించడంలో విఫలమయ్యారని చెప్పక తప్పదు. ఎల్లంపల్లి పంచాయతీ పరిధిలోని ఉన్న సోలార్ ప్లాంట్ సమీపంలో కుంటలో సోలార్లో అక్రమంగా కుంటలోంచి నీళ్లను ఖాళీ చేస్తున్న సంఘటనను స్థానిక పాత్రికేయులు సందర్శించి పత్రికల్లో పలు కథనాలు ప్రచురించిన అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదంటే అధికారుల తీరు ఎలా ఉందో ఊహిస్తేనే అర్థం అవుతుంది. సోలార్ కాపువానికుంటలో నిండిన నిరంత యాజమాన్యం అక్రమం గా మోటర్లను పెట్టి మరి కాజేస్తుందని రైతులు గొల్లుమంటున్నారు. కోరంపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న రెటన్యూ పవర్ లో దీవెనమ్మ (కర్ణముని కుంట), దివాడి కుంట కాలువను కబ్జా చేశారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. షేర్ పల్లి లో ఆర్ సంఘోని కుంటలను కబ్జా చేసి సోలార్ నిర్మాణాలు చేపట్టి దర్జాగా విద్యుత్ ఉత్పత్తి ని కొనసాగిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సోలార్ నిర్మాణంలో ప్రభుత్వ భూములను, చెరువులను, కుంటలను కబ్జా చేసి సోలార్ నిర్మాణాలను చేశారని అప్పట్లో ఆందోళన చేసిన విషయం తెల్సిందే, కురిసిన భారీ వర్షాలకు వర్షాలకు కుంట నిండిపోవడంతో సోలార్ పలకలు కొంత భాగం పూర్తిగా నీరు నిండింది. దీంతో ఎవరికి చెప్పేది ఏముంది అనుకున్నారో ఏమో దర్జాగా మోటర్లను పెట్టి సమీపంలో మరో చెరువులోకి నీటిని చేరవేయడం చేస్తుంటారు. దీంతో ఆ చెరువుకింద పంట పోలాలు నీట మునిగాయి. ఇక్కడ ఈకుంట కింద ఉన్న ఆయా కట్టదారులు పంటలకు నీరందక తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు అంటున్నారు.







## ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం

- **వృద్ధులకు ఎటువంటి సమస్యలు వచ్చినా మా దగ్గరకు రావచ్చు : వేగినాటి**

**టి మీడియా ,అక్టోబర్ 11, ఖమ్మం**

ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం అక్టోబర్ 1న పురస్కరించుకొని శనివారం స్థానిక మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్లో ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమము జిల్లా సీనియర్ సిటిజన్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ రామ్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ గారు మాట్లాడుతూ వృద్ధులకు ఎటువంటి సమస్యలు వచ్చినా మా దగ్గరకు రావచ్చు అని వారికి తగిన సలహాలు, సమస్యలకు పరిష్కారాలు మీకు ఇవ్వగలమని భరోసా ఇచ్చినారు. అలాగే డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రామ్ గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ జిల్లాలో గల సీనియర్ సీజన్స్ కి ఎటువంటి సమస్యలు వచ్చినా నా దగ్గరికి వచ్చిన మీకు త్వరితగతిన పరిష్కారం చేయగలరని సూచించారు. అలాగే సీనియర్ సిటిజన్స్ యొక్క సలహాలు వారి యొక్క సూచనలు మనకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. అలాగే సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ సురేష్ గారు సైబర్ క్రైమ్ కి సంబంధించిన ఎటువంటి సమస్యలు అయినా మా దగ్గరకు వస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు, డాక్టర్ రమేష్ బాబు గారు మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ సమాజానికి వెన్నె ముక అని పేర్కొన్నారు. అలాగే డాక్టర్ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ మీయొక్క ఆరోగ్యం పట్ల ఎప్పుడు జాగ్రత్తగా ఉండాలని అలాగే బిపి షుగర్ మరియు ఇతర ఆరోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు డాక్టర్ సంప్రదించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంనకు వచ్చిన వృద్ధులకు సన్మానం చేయడం జరిగినది. ఈ సన్మాన గ్రహీతలు రిటైర్డ్ డిఎస్పి కేదాసు నరసయ్య, రాయల వెంకటేశ్వర్లు, ఆకుల గణపతిరావు,భూపాల్ రెడ్డి, వాసుదేవరెడ్డి, కే కృష్ణమూర్తి, పరిష పుల్లయ్య, ఉత్తమ మాతృమూర్తి సరోజినీ బాయ్, రామ్మోహన్రావు, రామలింగారెడ్డి,రచ్చ రామారావు మరి ఇతర జిల్లాల నుంచి వచ్చిన మహబూబాద్ జిల్లా ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ సోమిరెడ్డి అండ్ దామోదర్ సన్మానించడం జరిగినది. ఈ సన్మాన గ్రహీతలకు పూల మాలలు సాలువ మెమొంతాలతో జనరల్ సెక్రెటరీ సాదినేని జనార్దన్ రావు గారు వీరందరినీ ఆహ్వానించారు. ఈ సభ వేదికకు కొత్త సత్యనారాయణ రెడ్డి ఇచ్చిన ప్రముఖుల అందరిని స్టేజి మీద ఆహ్వానించి వారిని పరిచయం గావించినారు. యొక్క కార్యక్రమంనకు జిల్లా నలుమూల నుండి 300 పైగా వృద్ధులు పాల్గొన్నారు. ఉదయం నుండి వీరికి కావలసిన అల్పాహారము మరియు బోజన సదుపాయాలను కూడా ఖమ్మం జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో వైస్ చైర్మన్ మూలగుండ్ల శ్రీహరి గారు, సెక్రటరీ జి సూర్య ప్రకాష్ రావు, గౌరవ గౌరవసలహాదారు గోవర్ధన రావు, జల్ల వెంకటేశ్వర్లు,గజేంద్ర నాగేశ్వరరావు తాత రాఘవయ్య, కుటుంబరావు మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమెల్సీ శంభీపూర్ రాజు

**టీ మీడియా, అక్టోబర్ 11, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ నివాసులు మిద్దెల మల్లారెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు .ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ మురళి యాదవ్, విష్ణు వర్ధన్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్ శేఖర్,స్థానిక నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యంతరం బీసీ రిజర్వేషన్లకు ఎందుకు..?

- **నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ అధ్యక్షులు బీరయ్య యాదవ్**

**టీ మీడియా, అక్టోబర్ 11 ,సంగారెడ్డి ప్రతినిధి:**



చట్టబద్ధంగా పెంచిన బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర హైకోర్టు విధించిన స్టే బీసీ సమాజానికి తీవ్ర నిరాశ కలిగించిందని, ఇది బీసీల హక్కులపై చేసిన దాడిగా భావిస్తున్నామని. నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జాతీయ అధ్యక్షులు బీరయ్య యాదవ్ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన పేర్కొన్నారు. ఆర్థికంగా బలహీనమైన విభాగం రిజర్వేషన్లపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయరు, కానీ బీసీ రిజర్వేషన్లకు వస్తే ప్రతిసారి అడ్డంకులు సృష్టించడం ఆలోచనాత్మకంగా జరుగుతోందని విమర్శించారు. బీసీలకు సంబంధించిన రిజర్వేషన్ల చట్టం గవర్నర్ ఆమోదించి ఉంటే, ఈరోజు హైకోర్టులో స్టే వచ్చేది కాదని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగపరమైన రక్షణ లభించాలంటే వాటిని తొందరగా తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ ఆ బాధ్యతను తీసుకోకపోవడం బీసీల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. బీసీ సమాజం కోసం బీజేపీ కట్టుబడి ఉంటే ఇప్పటికీ బీసీ రిజర్వేషన్ల అమలుకు కేంద్రం ముందుకు వచ్చేది. కానీ బీసీల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చూపించడం, ఆర్థికంగా బలహీనమైన విభాగం రిజర్వేషన్లకు మౌనం వహించడం దురదృష్టకరం అని ఆయన అన్నారు. బీసీల ఐక్యతే ఈ దేశంలో నిజమైన సామాజిక న్యాయం సాధించగలదని, ఈ పోరాటం ఇక ఆగదని ఆయన స్పష్టం చేశారు. బీసీ సమాజం రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో సమాన అవకాశాలు పొందే వరకు నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నేటివ్ ఇండియన్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాహుల్, బీసీ నాయకులు శేఖర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పోషకాహారం అందించటమే అభియాన్ లక్ష్యం

- **అంగన్వాడి టీచర్ సరిత**

**టీ మీడియా, అక్టోబర్11,ఉమ్మడి మెదక్ బ్యూరో:**



పిల్లలు మహిళలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే పోషణ అభియాన్ లక్ష్యమని అంగన్వాడీ టీచర్ సరిత అన్నారు.. పోషణ పక్వాడ లో భాగంగా శనివారం టేక్మాల్ మండలం ఎల్లుపేట సెక్టార్ లోనీ ఎల్లంపల్లి అంగన్వాడీ కేంద్రంలో పొషన్ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు సరిత, ప్రవళిక, దేవి, ఆధ్వర్యంలో నిర్వహించారు.. అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారం అందిస్తుందని దీనిని గ్రామంలోని గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. అంగన్వాడి కేంద్రంలో అందించేటటువంటి పాలు గుడ్లు ఆకుకూరలతో కూడినటువంటి భోజనం గర్భిణీలో బాలింతలు పిల్లలకు మంచి పోషిక విలువలతో కూడిన ఆహారం లభిస్తుందని అన్నారు.. తల్లి బిడ్డకు జన్మ ఇచ్చిన గంటలోపు ముర్ర పాలూ తప్పనిసరిగా అందించాలని అందులో పోషక విలువలు అధికంగా ఉంటాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రవళిక, దేవి, ఏఎన్ఎం అనసూయ,ఆయా బుజ్జమ్మ, ఆశా వర్కర్ రాణి, గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## 100 కాల్ ద్వారా ప్రాణాలను కాపాడిన పోలీస్

- **అభినందించిన ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు**

**టీ మీడియా ,అక్టోబర్ 11, మెదక్ బ్యూరో:**



హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగ్సన్పల్లి గ్రామంలో జరిగిన ఒక ప్రాణాపాయ ఘటనలో, డయల్ 100 సిబ్బంది తక్షణ స్పందనతో ఒక మహిళ ప్రాణాలను కాపాడారు. ఉదయం డయల్ 100కి మహిళ ఆత్మహత్య యత్నం చేస్తోందని సమాచారం అందడంతో, వెంటనే హెూమ్ గార్డ్ వరప్రసాద్, జైయానంద్, రమేష్ ,కేవలం 5 నిమిషాల్లో సంఘటనా స్థలమైన లింగ్స న్ పల్లి గ్రామానికి చేరుకున్నారు. అక్కడ ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి ప్రవేశించిన సిబ్బంది, తక్షణమే సి పి ఆర్ , చేసి, బాధిత మహిళకు ప్రాణాపాయం జరగకుండా చేసి, ప్రాణాలతో పోలీస్ వాహనంలో మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వారి సమయస్ఫూర్తి, ధైర్యసాహసం, సేవా భావం కారణంగా మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ ముగ్గురు సిబ్బందిని ఘనంగా సన్మానించి రివార్డ్ మంజూరు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ, డయల్ 100 సిబ్బంది చూపిన అప్రమత్తత, స్పందన, సేవా నిబద్ధత ప్రజలకు ఆదర్శప్రాయమైనది అని పేర్కొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం

- **బొంగునూరి కిషోర్ రెడ్డి**

**టీ మీడియా, అక్టోబర్ 11, మేడ్చల్**



ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని చర్చిగా గిల్లాపూర్ గ్రామంలో నివసిస్తున్న మైనారిటీ యువతికి ఇటీవల మెదడులో రక్తం గడ్డకట్టి న సమస్య (బ్లడ్ క్లాట్) తలెత్తింది. కుటుంబ ఆర్థిక పరిస్థితి బలహీనంగా ఉండటంతో వైద్యం అందించడం కష్టంగా మారింది. ఈ విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గౌరవనీయ బొంగునూరి కిషోర్ రెడ్డి తక్షణమే స్పందించారు. బాధిత యువతికి సిఎంఆర్ఎఫ్( ఎల్. ఓ. సి) ద్వారా అవసరమైన వైద్య చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. సర్జరీవిజయవంతంగా పూర్తయ్యి, యువతి ప్రస్తుతం ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవడంతో కిషోర్ రెడ్డి స్వయంగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆమె కుటుంబాన్ని ధైర్యం చెప్పడంతో పాటు,10,000 ఆర్థిక సహాయం కూడా అందించారు. ప్రజల బాధలో భాగస్వాములవుతున్న ఆయన ఉదారత, సేవాభావం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో దుండిగల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ శ్రీశైలం ముదిరాజ్, దొంతి మహేష్ ముదిరాజ్, క్రిష్ణ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ పుణ్యక్షేత్రాలకు రైల్వే సేవలు



- ద్వారకా నుంచి రామేశ్వరం వరకు

**టీ మీడియా, అక్టోబర్ 11, హైదరాబాద్ :**
దేశంలోని ప్రముఖ దర్శనీయ ప్రదేశాలకు వెళ్లేందుకు మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ మీదుగా సేవలు అందుబాటులో ఉన్నాయి. గతంలో తిరుమల తిరుపతికి వెళ్లేందుకు మాత్రమే రైళు ఉండేవి. ఇతర పుణ్యక్షేత్రాలకు వెళ్లాలంటే బస్సులు, కార్లు, ఇతర ప్రైవేటు వాహనాలలో వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం దేశంలోని ప్రధాన ఆలయాలను సందర్శించేందుకు జిల్లా మీదుగా పలు రైళ్లు నడుస్తున్నాయి.

**ఓకా- రామేశ్వరం :**
శ్రీకృష్ణుడి జన్మస్థానమైన ద్వారకా నుంచి రామేశ్వరం వరకు పలు పుణ్యక్షేత్రాలను కలుపుతూ ఓకా- రామేశ్వరం రైలు ప్రతి బుధవారం నడుస్తోంది. తిరుగు ప్రయాణంలో శనివారం మహబూబ్‌నగర్ మీదుగానే రాకపోకలు చేస్తోంది. ఇది ద్వారక, తిరుపతి, మధురై (మధుర మీనాక్షి) మీదుగా రామేశ్వరం వరకు సేవలు అందిస్తోంది. తెలంగాణలోని బాసర జ్ఞాన సరస్వతి దేవిని దర్శించుకునేందుకు భక్తులు ఈ రైల్లోనే భారీగా వెళ్తుంటారు.

**అజ్మేర్ వెళ్లేందుకూ :**
ముస్లింల ప్రముఖ సూఫీ దర్గా ఉన్న రాజస్థాన్‌లోని అజ్మేర్‌కు మహబూబ్‌నగర్ మీదుగా వెళ్లేందుకు రెండు రైళ్లు నడుస్తున్నాయి. జైపూర్- మైసూర్ ప్రతి మంగళ, గురువారాల్లో నడుస్తోంది. మళ్లీ తిరుగు ప్రయాణంలో గురు, శనివారాల్లో మహబూబ్‌నగర్ మీదుగా వెళ్తాయి. ఈ రైలు అజ్మేర్ దర్గా స్టేషన్ మీదుగా సేవలు అందిస్తోంది.

**సాగర సొగసులు చూసేందుకు :**
మహబూబ్‌నగర్ నుంచి ప్రతి రోజు విశాఖపట్నానికి ఎక్స్‌ప్రెస్ రైలు నడుస్తోంది. ఇది అన్నవరం సత్యనారాయణ సామిని దర్శించుకునే భక్తులకు సైతం సులభంగా అందుబాటులో ఉంది. పుణ్యక్షేత్రాలను దర్శించడానికి రైల్వే శాఖ భారత్? గౌరవ్? పేరిట రైళ్లను నడుపుతోంది. పూర్తి వివరాల కోసం ఐఆర్?సీటీసీ వెబ్?సైట్?ను సందర్శిస్తే పూర్తి వివరాలు లభిస్తాయి.

**తిరుపతికి నిత్యం రెండు :**
కాచిగూడ- చెంగల్పట్టు, కాచిగూడ- చిత్తూరు వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిత్యం మహబూబ్‌నగర్ మీదుగానే వెళ్తున్నాయి. మహారాష్ట్ర నాగర్‌సోల్- చెన్నై మధ్య నడిచే రైలు వయా షిరిడీ, మహబూబ్‌నగర్ మీదుగా తిరుపతి వారంలో (బుధవారం) ఒకరోజు నడుస్తోంది. మురుడేశ్వర్ ఎక్స్‌ప్రెస్ కాచిగూడ నుంచి మురుడేశ్వర్‌కు మంగళ, శుక్ర వారాల్లో నడుస్తోంది. అలాగే ఇది తిరుపతి మీదుగా వెళ్తోంది. హజ్రత్ నిజాముద్దీన్ తిరుపతి ఏపీ సంపర్క్ క్రాంతి రైలు వారంలో మూడు రోజులు (సోమ, గురు, శని), కాచిగూడ నుంచి నాగర్‌కోయిల్ వయా తిరుపతి మంగళ, ఆదివారాల్లో నడుస్తోంది. సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే సెవన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్‌ను అధికారులు ప్రతి మంగళ, శుక్ర వారాల్లో నడుపుతున్నారు.

**అనేక మార్పులు :**
తెలంగాణలో గడిచిన దశాబ్దకాలంలో రైల్వేపరంగా అనేక మార్పులు, చేర్పులు చోటుచేసుకున్నాయి. కొత్త లైన్ల నిర్మాణం, ఉన్న వాటిని విస్తరించడం, విద్యుదీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయని రైల్వే శాఖ తెలిపింది. రాష్ట్రంలో రైల్వే మౌళిక వసతులను కల్పించడానికి మూలధన వ్యయాన్ని భారీగా పెంచినట్లు తెలిపింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా అనేక స్టేషన్లను అప్?గ్రేడ్? చేసే ప్రక్రియ కొనసాగుతోంది. తెలంగాణలో ఇప్పటికే అత్యాధునిక హంగులతో చర్లపల్లి రైల్వేస్టేషన్?ను నిర్మించి అందుబాటులోకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే.



## బాలికల తోనే ప్రపంచానికి భవిష్యత్తు

- మాజీ సర్పంచ్ కళావతమ్మ

**టీ మీడియా అక్టోబర్ 11 వనపర్తి బ్యూరో :**
బాలికలతోనే ప్రపంచ భవిష్యత్తు ముడివడి ఉందని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ కళావతమ్మ అన్నారు. శనివారం వనపర్తి ఆఫీస్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ( ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళా సమాఖ్య నేతలు బాలికలకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలను పుట్టనిద్దాం చదవనిద్ధం ఎదగనిద్దాం అంటూ నినాదాలు చేశారు. కళావతమ్మ మాట్లాడుతూ ఈనాటి బాలికే రేపటి మహిళా అన్నారు. ఆకాశం, భూమిలో సగభాగంగా మహిళలు ఉన్నారన్నారు. వారి అభివృద్ధి లేకుండా ప్రపంచానికి మనుగడ లేదన్నారు. ఆడపిల్లలను కడుపులోనే చంపేస్తున్నారని ఈ పరిస్థితి మారాలన్నారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను పెంచాలన్నారు. సమాజంలో చిన్న చూపు పోవాలన్నారు. మగ పిల్లలతో సమానంగా అంతకంటే ఎక్కువగా ఆడపిల్లలు అన్ని రంగాల్లో ముందుకు వెళున్నారన్నారు. కుటుంబాన్ని చక్కదిద్దటంలో మహిళల పాత్ర ఎంతో ఉందన్నారు. బాలికలను ఆరోగ్యవంతులుగా ఆదర్శంగా పెంచాలన్నారు. బాలికలు లేకుంటే సృష్టి లేదని, మానవజాతి అంతరిస్తుందన్నారు. బాలికలను సంరక్షించి ప్రపంచ మనుగడను కాపాడాలి అన్నారు. పట్టణ కన్వీనర్ జయమ్మ, జ్యోతి సుప్రియ రూప సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ శివ, రమణ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి దిబ్బలను తొలగించాలి : జిటి శ్యామ్

**టీ మీడియా, అక్టోబర్ 11, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎంట్రన్స్ గేటు దగ్గర కొన్ని రోజులుగా మట్టిదిబ్బలు, చెత్త మరియు అపరిశుభ్రత ఉన్నది. ఆ ప్రాంతం గుండా ప్రతిరోజు విద్యార్థినులు, తల్లిదండ్రులు మరియు పాదచారులు ప్రయాణిస్తున్నారు. దయచేసి ఆ ప్రదేశాన్ని తక్షణమే శుభ్రపరచి, చదును చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి. విద్యార్థినుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఇది అత్యవసరమైన చర్యగా భావిస్తున్నామనీ వారు అన్నారు.



## డాక్టర్ అంజలీ నింబాల్కర్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**టీ మీడియా, అక్టోబర్ 11, మేడ్చల్:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ పట్టణం డీసీసీ భవన్ లో శనివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జాతీయ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ అంజలీ నింబాల్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సంబంధించిన కార్యక్రమాల పట్ల డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ లు, మైనంపల్లి హనుమంత్ రావు, బండి రమేష్, శ్రీ తోటకూర వజ్రేశ్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, కోలన్ హనుమంత్ రెడ్డి, రంగం, భూపతి రెడ్డి, నక్క ప్రభాకర్, విజయ రెడ్డి తో కలిసి సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రిలయన్స్ పవర్ ప్రతినిధిని అరెస్టు

**టీ మీడియా, అక్టోబర్ 11, ముంబై:**




వ్యాపారవేత్త అనిల్ అంబానీకి చెందిన రియలన్స్ గ్రూపు ప్రతినిధిని అరెస్టు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శనివారం వెల్లడించింది. మనీల్యాండరింగ్ చట్టం కింద అరెస్టు చేశారు. రిలయన్స్ పవర్ సంస్థలో చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న అశోక్ పాల్‌ను ఈడీ కస్టడీలోకి తీసుకున్నది. పీఎంఎల్ఏ కింద కేసు ఫైల్ చేశారు. బ్యాంకులకు కోట్లు ఎగవేసిన కేసులో అనిల్ అంబానీకి చెందిన కంపెనీలపై ఈడీ దర్యాప్తు చేపడుతున్నది. ఫేక్ బ్యాంక్ గ్యారెంటీ కేసులో అతన్నిఢిల్లీ ఆఫీసుకు తీసుకెళ్లారు. ఇవాళ ఉదయం 9.30 గంటలకు ఆయన్ను జడ్జీ ముందు ప్రవేశపెట్టనున్నారు. ఏడీఏ గ్రూపు కేసులో పాల్‌ను అరెస్టు చేశారు. యెస్ బ్యాంకుతో లింకున్న ఆర్థిక నేరాభియోగాలు నమోదు అయ్యాయి. ఏడీఏ గ్రూపుకు గతంలో అనిల్ అంబానీ నేతృత్వం వహించారు. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూపు సుమారు 17 వేల కోట్ల ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తున్నది. 2017 నుంచి 2019 మధ్య కాలంలో యెస్ బ్యాంకు నుంచి మూడు వేల కోట్లు రుణం తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ సొమ్మును డైవర్ట్ చేశారు. సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సుమారు 68.2 కోట్ల ఫేక్ బ్యాంక్ గ్యారెంటీ ఇచ్చినట్లు ఈడీ ఆరోపిస్తున్నది.

# కాంగ్రెస్ బాకీ కార్డు ప్రచారం

- అప్పు కట్టి ఓట్లు అడగండి
- బిఆర్ఎస్ నాయకుడు షేక్ జహంగీర్

**టీ మీడియా అక్టోబర్ 11 వనపర్తి బ్యూరో :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 66 అబద్ధాలు మోసాల పైన వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వనపర్తి పట్టణ మున్సిపాలిటీలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ బాకీ కార్డు లో ఉన్న బాకీ ని తెలంగాణ ప్రజలకు తీర్చి ఓట్లు అడగాలని కోరుతూ వనపర్తి పట్టణ మున్సిపాలిటీలోని 31 వ వార్డు టిఆర్ఎస్ పార్టీ నాయకుడు షేక్ జహంగీర్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం కొనసాగింది. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పైన ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణలను ఆయన తిప్పికొడుతూ ఎమ్మెల్యే చేసిన పనులను ప్రజలకు వివరించారు, ఎక్కడ ఏమి పని చేశాడు ఎమ్మెల్యే చెప్పాలని ప్రజలను ఆయన ప్రశ్నించారు, గతంలోనే జరిగిన అభివృద్ధి కనిపిస్తుంది తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 22 నెలల కాలం గడిచినా కూడా ఎక్కడ ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని ఆయన 31 వ వార్డు ప్రజలకు వివరించారు, ఇప్పటికైనా ప్రజలు గమనించి మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని వచ్చేది తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం స్థానిక ఎన్నికల తో పాటు సార్వత్రిక ఎన్నికల్లో కూడా 2029 లో



తెలంగాణలో టిఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని ఆయన భీమా వ్యక్తం చేశారు, మాయమాటలకు స్వస్తి పలికి ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్సిపాలిటీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# లిఫ్ట్ ప్రమాదాల నివారణకు కొత్త భద్రతా కోడ్

- డిసెంబర్ 22 నుంచి రూల్స్ అమలు

**టి మీడియా, అక్టోబర్ 10 , హైదరాబాద్ :**



ఈ మధ్యకాలంలో లిఫ్ట్?ల వినియోగం బాగా పెరిగిపోయింది. వీటి వినియోగం పెరగడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. లిఫ్ట్? డోర్స్? ఉన్నట్టుండి తెరుచుకోవడం, లిఫ్ట్? వెళుతూ మధ్యలోనే ఆగిపోవడం, సడెన్?గా కిందకు పడిపోవడం వంటివి జరుగుతున్నాయి. ఈ ప్రమాదాల్లో కొందరు చనిపోగా, మరికొందరు గాయాలతో బయటపడిన వార్తలు చూశాం. తరచూ జరిగే ఈ ప్రమాదాలను నివారించడానికి బ్యూరో ఆఫ్? ఇండియన్? స్టాండర్డ్స్?(బీఐఎస్?) భద్రతా ప్రమాణాలను పెంచింది.

యూరోపియన్ నిబంధనల స్థాయిలో ఆటోమేటిక్? డోర్? లాకింగ్?, స్పీడ్? గవర్నర్లను తప్పనిసరి చేసింది. డిసెంబరు 22 నుంచి దేశంలోని ఎలివేటర్ల తయారీదారులు కొత్త లిఫ్ట్? భద్రతా కోడ్?ను పాటించాల్సి రానుంది. ఇప్పుడున్న ఐఎస్? 14665 స్థానంలో ఐఎస్? 17900 కోడ్?ను తీసుకువచ్చింది. ప్రయాణికులు, టెక్నీషియన్లు, స్థిరాస్తుల భద్రతకు లిఫ్ట్?లను ఎలా రూపొందించాలి? ఎలా ఇన్?స్టాల్? చేయాలి? ఎలా ఆపరేట్? చేయాలనేది ఇందులో తెలిపారు.

**మెట్రో మాదిరి డోర్ లాక్ :**
ప్రస్తుతం కొన్నిసార్లు డోర్? పడక ముందే లిఫ్ట్?లు కదలడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. అందులో ఇరుక్కుని చనిపోయిన ఉదంతాలు ఉన్నాయి. కొత్త కోడ్? ప్రకారం ఎలివేటర్? కదలేటప్పుడు తలుపులు తెరుచుకోకుండా నిరోధించే వ్యవస్థ ఉండాలి. మెట్రోలో ప్రయాణిస్తున్నంత సేపు డోర్? తెరుచుకోదు. డోర్? పడిన తర్వాతే మెట్రో రైలు ముందుకు కదులుతుంది. ఇదే మాదిరి ఇకపై లిఫ్ట్?లు పని చేయనున్నాయి. లిఫ్ట్?లు కొన్నిసార్లు ఎక్కువ వేగంతో పైకి వెళుతుండటం ప్రమాదాలకు దారి తీస్తోంది. వీటి నిరోధానికి స్పీడ్? గవర్నర్లను ఏర్పాటు చేస్తారు. అధిక వేగంతో వెళ్లకుండా ఇది నియంత్రిస్తుంది. చాలా లిఫ్ట్?ల్లో వీల్?ఛైర్? పట్టడం లేదనే ఫిర్యాదులు ఉన్నాయి. ఇక నుంచి అవి పట్టే విధంగా లిఫ్ట్?లు ఉండాలి. (800 ఎంఎం) కనీసం గంటపాటు పనిచేసే అత్యవసర లైటింగ్? వ్యవస్థ తప్పనిసరి. స్టాండ్? బై విద్యుత్తు వ్యవస్థలు ఉండాలి. విద్యుత్తు అంతరాయాలు, ఇతర సమస్యల సమయంలో కమ్యూనికేషన్?కు ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలి.

రెండు రకాల కమ్యూనికేషన్? మార్గాలు ఉండాలి. 24 గంటలు సర్వీస్? ప్రొవైడర్? లేదంటే బిల్డింగ్? కంట్రోల్? రూంకు వీటిని అనుసంధానమై ఉండాలి. దృష్టి లోపం ఉన్నవారికి ఆడియో రూపంలో వినిపించేలా ఏర్పాట్లుండాలి.

**అన్ని రాష్ట్రాల్లో ఏకరీతిగా లిఫ్ట్ చట్టాలు అమలు :**
ప్రస్తుతం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో రీతిలో లిఫ్ట్? చట్టాలు అనేవి ఉన్నాయి. తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో చట్టాలు అనేవి లేవు. ఏపీలో మాత్రం అమల్లో లిఫ్ట్? చట్టం అమల్లో ఉంది. కొత్త భద్రతా కోడ్?తో భవన యజమానులు, బిల్డర్లు, లిఫ్ట్? తయారీదారులు స్థానిక చట్టాలతో పాటు బీఐఎస్? ప్రమాణాలు పాటించాలి కాబట్టి అన్ని రాష్ట్రాల్లో లిఫ్ట్?ల తయారీలో ప్రమాణాలు ఏకరీతిగా ఉండే అవకాశం ఉంది. ఎలివేటర్లపై జీఎస్?టీని తగ్గించాలని ఆయా సంఘాలు కోరుతున్నాయి.

**పాటించనివారిపై చర్యలకు చట్టం కావాలి :**
కొత్త లిఫ్ట్? భద్రతా కోడ్?లో నూతనంగా ఏర్పాటు చేసే లిఫ్ట్?లకు బీఐఎస్? గుర్తింపు పొందిన ఏజెన్సీలతో ఐఎస్? 17900కి అనుగుణంగా ధ్రువీకరణ తప్పనిసరి అని తెలంగాణ ఎలివేటర్స్? అసోసియేషన్? అధ్యక్షుడు చల్లా అవినాశ్? తెలిపారు. దీనికి అనుగుణంగా లేని వాటిని అనుమతించరన్నారు. లిఫ్ట్?లో ఉపయోగించే ప్రతి భాగం తాడు నుంచి భద్రతా గేర్?ల వరకు ఎక్కడ కొన్నారని చూసుకోవాలని చెప్పారు. వాటి సీరియల్? నంబరు, సరఫరాదారు ధ్రువీకరణ కలిగి ఉండాలని పేర్కొన్నారు. దేశీయంగా కొనుగోలును ప్రోత్సహించేలా కోడ్? రూపొందించాలని వివరించారు. ఆహ్వానించదగ్గ పరిణామమిది అని అన్నారు. కొత్త భద్రతా కోడ్? పాటించని తయారీదారులపై చర్యలు ఉండాలంటే లిఫ్ట్? యాక్ట్? అవసరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ చట్టాన్ని తీసుకురావాలని సూచించారు.

# అఫ్గాన్ మంత్రి ప్రెస్ మీట్ వివాదం

### మహిళా జర్నలిస్టుల నిషేధంపై కేంద్రం వివరణ

**టీ మీడియా, అక్టోబర్ 11, అఫ్గనిస్థాన్ :**



విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశానికి మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై తలెత్తిన వివాదంపై విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పందించింది. అఫ్గాన్ విదేశాంగ మంత్రి శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది. జర్నలిస్టులను ముత్తఖీ ఆహ్వానించలేదంటూ వార్తలు వచ్చాయి. ఈ ఘటనపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. విపక్షాలు కూడా మహిళా జర్నలిస్టులకు మద్దతుగా మాట్లాడాయి. ఈ క్రమంలో కేంద్రం స్పందించింది. ఆ ప్రెస్ మీట్?తో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది.

**అసలేం ఏమి జరిగింది?**
విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో శుక్రవారం ముత్తఖీ ద్వైపాక్షిక చర్చలు జరిపిన తర్వాత దిల్లీలోని అఫ్గాన్ రాయబార కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. అయితే, మహిళా జర్నలిస్టులను లోపలికి అనుమతించకపోవడంతో ఈ సమావేశంపై తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. సమావేశానికి కేవలం ఎంపిక చేసిన పురుష జర్నలిస్టులు, అఫ్గాన్ రాయబార కార్యాలయ అధికారులు మాత్రమే హాజరయ్యారు. ఈ మీడియా సమావేశంలో ముత్తఖీ భారత్-అఫ్గాన్ సంబంధాలు, మానవతా సహాయం, వాణిజ్య మార్గాలు, భద్రతా సహకారం వంటి ప్రాంతీయ అంశాలపై మాట్లాడారు.

**బీజేపీపై కాంగ్రెస్ ఫైర్**
మహిళా జర్నలిస్టులను మీడియా సమావేశానికి అహ్వానించకపోవడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ఈ సంఘటనపై తీవ్రంగా స్పందించారు. భారత మహిళా జర్నలిస్టులకు అవమానంగా అభివర్ణించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ తమ వైఖరిని స్పష్టం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మాజీ కేంద్ర హోం మంత్రి పి. చిదంబరం ఈ సంఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తోటి మహిళా సహచరులకు మద్దతుగా పురుష జర్నలిస్టులు ప్రెస్ మీట్ నుండి బహిష్కరించాల్సింది అని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళా జర్నలిస్టుల విషయంలో వ్యవహరించిన తీరును కాంగ్రెస్ ఎంపీ కార్తీ పి. చిదంబరం తప్పుబట్టారు. ఈ ఘటన హాస్యాస్పదంగా ఉందన్నారు. తాలిబన్ల వివక్షపూరిత ఆచారాలకు భారత ప్రభుత్వం అనుమతించిన విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఎస్. జైశంకర్‌ల తీరును ఆయన ఎండగట్టారు.

**మొదటి బృందం ఇదే**
ముత్తఖీతో జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక ప్రకటన చేశారు. అఫ్గాన్?లోని కాబూల్‌లో ఉన్న భారతదేశ సాంకేతిక మిషన్‌ను భారత రాయబార కార్యాలయం స్థాయికి అప్‌గ్రేడ్ చేస్తామని ప్రకటించారు. తాలిబాన్ 2021 ఆగస్టులో అఫ్గనిస్థాన్?లో అధికారాన్ని చేపట్టిన తర్వాత కాబూల్ నుంచి భారత్‌కు వచ్చిన మొదటి ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ముత్తఖీదే కావడం గమనార్హం.

## ఆర్టీఐ నిర్వీర్యం

- నత్తను మరిపిస్తున్న సమాచార కమిషన్లు

**టి మీడియా, అక్టోబర్ 10 ,న్యూఢిల్లీ:**




దేశంలో సమాచార హక్కు చట్టం నీరుగారిపోతున్నది. ప్రభుత్వ విభాగాలు, సంస్థల నుంచి ప్రజలు సమాచారాన్ని పొందేందుకు కేంద్రం తీసుకొచ్చిన ఈ చట్టం లక్ష్యం నెరవేరడం లేదు. సమాచార కమిషన్లలో ఏదైనా అప్పీల్ లేదా ఫిర్యాదు చేస్తే, అది విచారణకు రావడానికి ఏండ్లకు ఏండ్లు సమయం పడుతున్నది. ఉదాహ రణకు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్‌లో ఒక అప్పీల్ లేదా ఫిర్యాదునో జూలై 1న దాఖలు చేశారనుకుంటే అది 29 ఏండ్ల తర్వాత 2054లో విచారణకు వస్తుంది అని ఓ స్వచ్ఛంద సంస్థ గురువారం వెల్లడించింది. దేశ వ్యాప్తంగా ఉన్న సమాచార కమిషన్‌లలో నెలవారీ పరిష్కారమవుతున్న కేసుల సంఖ్య ఆధారంగా ఈ విశ్లేషణ చేసినట్టు తెలిపింది. దేశ వ్యాప్తంగా ఉన్న సమాచార కమిషన్ల రిపోర్ట్ కార్డును విజిలెంట్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ ప్రచురించింది. దీని ప్రకారం దేశవ్యాప్తంగా ఉన్న సమాచార కమిషన్లలో నాలుగు లక్షలకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇక రాష్ట్రాల వారీగా సమాచార కమిషన్లలో నెలవారీ పరిష్కారమవుతున్న కేసులను పరిగణనలోకి తీసుకుంటే తెలంగాణలో ఒక కేసుకు 29 ఏండ్ల రెండు నెలలు, త్రిపురలో 23 ఏండ్లు, ఛత్తీస్‌గఢ్‌లో 11 ఏండ్లు, మధ్యప్రదేశ్, పంజాబ్‌లలో ఏడేండ్లు సమయం పడుతుందని ఈ నివేదిక వెల్లడించింది. 18 కమిషన్లలో ఒక కేసు పరిష్కారానికి ఏడాదికి పైగా సమయం పడుతున్నదని తెలిపింది. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 25 ప్రకారం ప్రతి కమిషన్ ఈ చట్టంలోని నిబంధనల అమలుపై ప్రతి సంవత్సరం నివేదికను తయారు చేసి పార్లమెంట్‌కు కానీ, అసెంబ్లీకి కానీ సమర్పించాలి. కానీ 29లో 20 సమాచార కమిషన్లు 2023-24 ఏడాదికి తమ వార్షిక నివేదికలనే తయారు చేయలేదు. ఈ ఏడాది జూన్ 30 నాటికి 20 సమాచార కమిషన్లలో 4,13,972 అభ్యర్థనలు, ఫిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి.



## రైతును రాజును చేయాలన్నదే లక్ష్యం

### మంత్రి పొంగులేటి

**టీ మీడియా, అక్టోబర్ 11, నేలకొండపల్లి :** "రైతును రాజును చేయడం, పేదలకు సొంత ఇల్లు ఇవ్వడం, ప్రతి అర్హుడికి రేషన్ కార్డు అందించడం... ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలంలో శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ముజ్జుగూడెం గ్రామంలో ముజ్జుగూడెం నుండి గువ్వలగూడెం వరకు రూ. 2.60 కోట్లు అంచనా వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి, పైనంపల్లి గ్రామంలో రూ. 15 లక్షల అంచనా వ్యయంతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అప్పుల పాలైన తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడా తగ్గనీయకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం ఇస్తున్నామని చెప్పారు. పది సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డూ ఇవ్వని పరిస్థితిని మార్చి... ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని వివరించారు. రాబోయే రోజుల్లో ప్రజల ఆశీర్వాదమే ప్రభుత్వానికి బలం కావాలన్నారు. పాలిచ్చే గేదె లాంటి ఈ ప్రభుత్వం ప్రజల దీవెనలతో ముందుకు సాగుతుందని మంత్రి పేర్కొన్నారు.